మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 46
పేజీలు : 3

మంగళవారం 02 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు. వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.


GSTIN:36FDKPS1308P1ZX

టీ-మీడియా సామాజికం... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in


# కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తు

# సీబీఐకి



## అసెంబ్లీలో 9.5 గంటల పాటు చర్చ

- సమాధానమిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారని విమర్శ

**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించింది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కాళేశ్వరంపై దాదాపు తొమ్మిదిన్నర గంటల పాటు సభలో సుదీర్ఘమైన చర్చలు, వాదనలు జరిగాయి.కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై దర్యాప్తు కోసం కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని, అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి డబ్బులు దోచుకున్న వారిని శిక్షించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.రూ.లక్ష కోట్లు పోయాయి : అంతకుముందు సభలో మాట్లాడిన సీఎం రేవంత్? నాటి బీఆర్ఎస్? పెద్దలు వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చి రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్ రావును శిక్షించాల్సిన అవసరం లేదా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయన్న సీఎం రేవంత్,? కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించకుండా జస్టిస్ పీసీ ఘోష్‌ను తక్కువ చేసి మాట్లాడటం ఏ రకంగా సరికాదని మండిపడ్డారు. అధిక వడ్డీలు తెచ్చి రాష్ట్రంపై మోయలేని భారం మోపారని ఆరోపించారు.తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే నిర్మాణ వ్యయం, లిఫ్టులు, నిర్వహణ భారం తగ్గేవన్న రేవంత్? రెడ్డి, అక్కడ ప్రాజెక్టుకు వాప్కోస్ పచ్చజెండా ఊపిందని గుర్తు చేశారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ మదిలో పడిన బీజం విషవృక్షమై తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. వాస్తవాలను బయట పెట్టారనే హరీశ్ రావు అక్కసు వెళ్లగక్కుతున్నారని సీఎం తప్పుపట్టారు. ఆదివారం అర్ధరాత్రి దాటాకా సాగిన సభ, సీఎం ప్రకటన అనంతరం నిరవధికంగా వాయిదా పడింది.మా చిత్తశుద్ధిని అనుమానించే విధంగా వాళ్లు మాట్లాడదల్చుకున్నరు. అందుకే ఈరోడు శషబిషలకు తావులేకుండా ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలనుకుంటుంది. మూడు బ్యారేజీల విషయంలో తప్పు జరిగిందని, అసలు ప్రణాళికలు లేవని కమిషన్ తేల్చి చెప్పింది. బ్యారేజీల్లో నిర్వాహణ లేక లోపాలు ఏర్పాడ్డాయని ఎన్డీఎస్?ఏ గుర్తించింది" రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రి

### దోషులపై కఠిన చర్యలు

కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లను లూటీ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు తాము హామీ ఇచ్చామని సీఎం రేవంత్? రెడ్డి గుర్తుచేశారు. అందుకు అనుగుణంగానే దోషులుగా తేలినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తాము ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు నెలల్లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్?లో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించామని తెలిపారు.ఎన్డీఎస్ఏ తాత్కాలిక, తుది నివేదికలు విజిలెన్స్ ప్రాథమిక, తుది నివేదికలతోపాటు కాగ్ నివేదికలను జస్టిస్ ఘోష్ కమిషన్‌కు ప్రభుత్వానికి సమర్పించిందన్న రేవంత్? రెడ్డి వాటి ఆధారంగానే కమిషన్ విచారణ జరిపిందని పేర్కొన్నారు. అయితే జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని అందుకే కమిషన్ రిపోర్టు చెల్లదని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారన్నారు.

### నోటీసుల కోసం వితండవాదం

విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే అలా ఇవ్వడం చెల్లదంటూ కేసీఆర్ న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారని, ఇలాంటి ఇబ్బందులున్నందునే జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. జస్టిస్ ఘోష్‌ది విచారణ కమిషన్ మాత్రమేనని నిర్ణయాధికారం లేదని స్పష్టం చేశారు. కమిషన్ నివేదికపై ప్రతిపక్షం సలహాలిస్తే ఇవ్వొచ్చు, లేదంటే లేదని సూచించారు. ప్రభుత్వపరంగా ఎలా ముందుకెళ్లాలో తాము నిర్ణయిస్తామని, అక్రమాలకు పాల్పడినవారిపై ప్రభుత్వపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కమిషన్‌పై హరీశ్‌రావు పిటిషన్



- అభ్యర్థనను నిరాకరించిన హైకోర్టు
- శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన

**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**

కాళేశ్వరం కమిషన్ నివేదికపై మాజీ మంత్రి, బీఆర్?ఎస్? ఎమ్మెల్యే హరీశ్?రావు ఇటీవల మధ్యంతర పిటిషన్? దాఖలు చేశారు. దీనిపై హరీశ్?రావు తరఫు న్యాయవాది అత్యవసర పిటిషన్ కింద విచారణ చేపట్టాలని కోరారు. సీబీఐ విచారణకు ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని కోర్టుకు ఏజీ తెలిపారన్నారు.అసెంబ్లీలో తీర్మానించకుండానే సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. రేపటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈఅభ్యర్థననుఉన్నతన్యాయస్థానంనిరాకరించింది. దీనిపై పదేపదే హరీశ్‌రావు తరఫు న్యాయవాది అభ్యర్థించినా కోర్టు అంగీకరించలేదు .మరోవైపు కాళేశ్వరం నివేదికపై ప్రభుత్వ నిర్ణయం తెలుసుకొని చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని సీజే ధర్మాసనం కోరింది. రేపు లేదా ఎల్లుండి చెబుతామని ఆయన బదులిచ్చారు. రేపటి వరకు ప్రభుత్వ నిర్ణయం చెప్పాలని ఉన్నత న్యాయస్థానం ఆయన్ను ఆదేశించింది. అనంతరం విచారణను రేపటికి వాయిదా వేసింది.


### కమిషన్ నియామకం ఉత్తర్వులు కొట్టివేయాలని

కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్?ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్? రావు ఆగస్టు 20న హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసీఆర్?? నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్? ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పిటిషన్?లో పేర్కొన్నారు.నివేదిక కాపీనీ కూడా అందజేయకుండా ప్రభుత్వం మీడియా ప్రచురణలకు ఇవ్వడం దురుద్దేశపూరితం,సహజన్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, జస్టిస్? ఘోష్? కమిషన్?ను చేర్చారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. తాజాగా శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించే బిల్లు ఆమోదం పొందడంతో మాజీ మంత్రి హరీశ్ రావు మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు.మరోవైపు తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్? సభ్యులు ఆందోళన చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించనున్నట్లు అసెంబ్లీ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మండలి ఛైర్మన్ పోడియాన్ని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు చుట్టుముట్టి నినాదాలు చేశారు. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు.

కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రతులను భారత రాష్ట్ర సమితి సభ్యులు చించివేసి ఛైర్మన్ వైపు విసిరారు. 'రాహుల్‌కు సీబీఐ వద్దు రేవంత్‌కు సీబీఐ ముద్దు' అంటూ నినాదాలు చేశారు. భారత రాష్ట్ర సమితి సభ్యుల తీరుపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పోడియం వద్దకు రావొద్దని కేటాయించిన స్థానాల్లోనే నిరసన తెలపాలని సూచించారు. బీఆర్?ఎస్? ఎమ్మెల్సీల నిరసనల మధ్యే మంత్రులు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులు సభ ఆమోదం పొందినట్లు మండలి ఛైర్మన్ ప్రకటించారు.

## హరీశ్‌రావు, సంతోష్, మేఘా కృష్ణారెడ్డివల్లే

## కేసీఆర్‌కు అవినీతి మరక



- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవి

**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాళేశ్వరంలో చిన్న భాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్టు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆమె స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరు వచ్చిందని అన్నారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని కవిత ప్రశ్నించారు.మాజీ ఎంపీ సంతోష్ కుమార్, హరీశ్‌రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని కవిత ఆరోపించారు. కేసీఆర్ జనం కోసం పనిచేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్‌రావు, సంతోష్ తనపై ఎన్నో సార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా ఏం మాట్లాడినా నోరు మెదపలేదని, కానీ ఈరోజు కేసీఆర్ బిడ్డగా ఎంతో బాధపడుతున్నట్లు తెలిపారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని కవిత విమర్శించారు.రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు, సంతోష్ మధ్య లోపాయకారి ఒప్పందం ఉందని విమర్శించారు. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ ఏమీ అనరని, తన తండ్రిపైనే బాణం వేస్తారని అన్నారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్ దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిందని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి ఫ్రెండ్లీనడ్‌గా సీబీఐ పేరు చెప్పారని, తాము కచ్చితంగా నిజాం బాటలోనే నడుస్తామని అన్నారు. నిజాం కట్టిన నిజాంసాగర్ నీళ్లే కదా మనం తాగుతున్నామని, కేసీఆర్‌పై సీబీఐ విచారణకు కారణం హరీశ్‌రావు, సంతోష్ అని విమర్శించారు. ఈ వయసులో కేసీఆర్ సీబీఐ విచారణ ఎందుకు ఎదుర్కోవాలని ప్రశ్నించారు. హరీశ్‌రావు, సంతోష్ తనపై ఎన్ని కుట్రలు చేసినా భరించానని, తనపై వ్యక్తిగతంగా దాడులు చేసినా వాళ్ల పేర్లు ఎప్పుడూ చెప్పలేదని, తన మాటల వల్ల బీఆర్ఎస్ శ్రేణులకు కోపం రావొచ్చని తెలిపారు. అప్పుడప్పుడూ వాస్తవాలు మాట్లాడుకుని మందు తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు.

మిగతా 3లో..

## గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలు

### సీఎం చంద్రబాబు విచారం



**టీ మీడియా ,సెప్టెంబర్ 1, అమరావతి బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్‌లోని వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్థానికంగా ఏర్పాట్లు చేసిన గణేష్ విగ్రహ ఊరేగింపు చేస్తుండగా ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది. విగ్రహాన్ని తీసుకెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఒక్కసారిగా జనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరి కొందరు భక్తులు గాయపడ్డారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాయపడిన వారిని వెంటనే స్థానిక హాస్పిట్‌కు తరలించారు. చనిపోయిన వారి మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు చింతలవీధి జంక్షన్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదంలో మరో ఇద్దరు మృతి చెందడంపై కూడా ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో ఆరుగురు గాయపడినట్లు అధికారులు వివరించారు. వారికి అందుతున్న వైద్య సాయంపై సిఎం ఆరా తీశారు. నిర్లక్ష్యంతో ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యల తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## దేవాలయాలకు కొత్త హంగులు

- రూ.2,202 కోట్ల అంచనాలతో ప్రణాళికలు
- జాబితాలో బాసర, భద్రాచలం, కాళేశ్వరం సహా 10 క్షేత్రాలు

**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌లను సిద్ధం చేస్తోంది. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రణాళికలను రూపొందించింది. బాసర, భద్రాచలం, జోగులాంబ సహా 8 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి రూ. 2,202.35 కోట్ల ఖర్చవుతుందని దేవాదాయశాఖ అంచనా వేసింది. లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానం (ధర్మపురి), సమ్మక్క సారలమ్మ (మేడారం) ఆలయాలకు అంచనా వ్యయంపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

**ముఖ్య కారణం ఏంటంటే ..?**

రాష్ట్రంలోని దేవాలయాలను సందర్శించే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలకు సంబంధించిన మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న సౌకర్యాలు సరిపోవడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్‌రావు ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్లు రూపొందిస్తున్నారు.రహదారుల విస్తరణ, పార్కులు, ట్రాఫిక్? నిర్వహణ, ఆహార పంపిణీ కేంద్రాలు, ఉద్యాన వనాలు, అగ్నిమాపక సేవలు, బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక, క్యూలైన్ కాంప్లెక్స్, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వసతులు వంటి సౌకర్యాల్ని కల్పిస్తారు.



**సీఎం ఆమోదానికి బాసర మాస్టర్‌ప్లాన్ :** వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ. 696.25 కోట్లతో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. ఈ దేవాలయాన్ని

మిగతా 3లో..

## యాత్ర'తో కాంగ్రెస్‌కు లాభం జరిగిందా

- రాహుల్ అనుకున్నది సాధించారా?



**టి మీడియా, సెప్టెంబర్ 1, ఢిల్లీ బ్యూరో :**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర ముగిసింది. అయితే యాత్రతో రాహుల్ గాంధీ ఏం సాధించారు? ఎస్ఐఆర్ ప్రక్రియపై రాహుల్ వాణి ఓటర్లకు చేరిందా? ఇండియా కూటమికి కలిగిన ప్రయోజనమేంటి? ఈ యాత్ర రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీకి లాభం ఏమైనా చేకూరుస్తుందా?ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా 65 లక్షల మంది పేర్లను ఓటర్ల ముసాయిదా జాబితా నుంచి ఎన్నికల సంఘం తొలగించాక రాహుల్ యాత్ర మొదలైంది. ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 1 వరకు సాగింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా చాలా తక్కువ సమయంలోనే 65 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించగా, బిహార్‌లోని 13.07 కోట్ల జనాభాలో 89 శాతం మంది గ్రామీణులే. వారిలో అక్షరాస్యతా శాతం కూడా తక్కువ .దీంతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన టెక్నికల్ అంశాలను ప్రజలు అర్థం చేసుకోలేకపోయారని రాహుల్ గాంధీ తన యాత్రలో పెద్ద ఎత్తున చెప్పారు. ఇంత హడావుడిగా సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఎస్ఐఆర్‌ను నిర్వహించి, లక్షలాది మంది ఓట్లను తొలగించాల్సిన అవసరం ఏం వచ్చిందని ఆయన గట్టిగా ప్రశ్నించారు. ప్రత్యేకించి పెద్దసంఖ్యలో ఓట్లను కోల్పోయిన కుటుంబాలు దీనితో రాహుల్ వ్యాఖ్యలతో కనెక్ట్ అయ్యాయి.ఉదాహరణకు గయ జిల్లా బారాచట్టి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నిదాని గ్రామపు పోలింగ్ బూత్ నంబర్ 161 పరిధిలోని 947 మంది పేర్లను ఓటరు జాబితా నుంచి ఈసీ తొలగించింది. వారందరికీ ఒకే ఇంటి అడ్రస్ ఉందనే కారణంతో ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇలాంటి అంశాలను తన యాత్రలో రాహుల్ గాంధీ హైలైట్ చేశారు. ఎందుకు తాము ఓటును కోల్పోయామో ప్రజలు తెలుసుకోలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి వెరిఫికేషన్ చేయకుండానే ఓటర్ల పేర్లను

మిగతా 3లో..

# తెలుగు వారంతా ఐక్యంగా ముందుకు

• సీఎం రేవంత్‌రెడ్డి



**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**
తెలుగు వాళ్లందరూ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అండగా నిలబడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. నీలం సంజీవ రెడ్డి, పీవీ నర్సింహారావు, నందమూరి తారక రామారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇవాళ(సోమవారం) తాజ్ కృష్ణాలో ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు వాళ్ల అస్తిత్వం కనుమరుగవుతోందని చెప్పుకొచ్చారు. సుదర్శన్ రెడ్డి ఎన్నికల బరిలోకి రావడంతో ఎన్డీఏ కూటమికి బలమైన సవాల్ విసిరినట్లుగా అయిందని తెలిపారు. ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా అందరికీ ఆశ్చర్యం కలిగించిందని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి రాజీనామాపై రాజకీయ ఒత్తిళ్లు ఎన్ని ఉన్నాయో అందరం గమనించామని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని మార్చాలనే వాళ్లకి రాజ్యాంగాన్ని కాపాడాలనే వారికి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలైట్ అని కొందరు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. నక్సలిజాన్ని ఫిలాసఫీతో వాదించి గెలవాలి కానీ అంతం చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. నక్సలిజం అనేది ఒక ఫిలాసఫీ అని.. మనకు ఒక ఫిలాసఫీ నచ్చవచ్చు, నచ్చకపోవచ్చని చెప్పుకొచ్చారు. తెలుగు వ్యక్తికి మద్దతు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌లకు విజ్ఞప్తి చేశారు. ఆత్మప్రభోదానుసారం ఉప రాష్ట్రపతి అభ్యర్థికి ఓటేయాలని తెలుగు రాష్ట్రాల ఎంపీలకు విన్నవించారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటేసేవారి ఓట్లు తొలగించాలని కొందరూ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఓటును కాపాడాలంటే దాన్ని కాపాడే వ్యక్తి కుర్చీలో కూర్చోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

# దొంగతనం కేసులో మైనర్లు

• 22 తులాల బంగారం స్వాధీనం



**టి మీడియా,సెప్టెంబర్ 1,ధర్మపురి ప్రతినిధి :**
ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో దొంగతనం కేసును రెండు టీంలుగా ఏర్పాటుచేసి 24 గంటల్లోనే కేసును ఛేదించిన ధర్మపురి పోలీసులు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ. ఫిర్యాది దారుడు ధర్మపురికి చెందిన కోలేటి మల్లికార్జున్ తండ్రి, విశ్వనాథం,వయస్సు,50 సంవత్సరాలు,కులం,వైశ్య, గత నెల ఆగష్టు 30 వ తేదీ ఆదివారం ఉదయం సుమారు 10,గంలకు,తన ఇంటికి తాళం వేసి బట్టల షాపుకు వెళ్ళి. ఆదే రోజు యాదవిధిగా సుమారురాత్రి7,గంటలసమయంలో ఇంటికి వెళ్ళి చూసేసరికి ఇంటికి వేసిన తాళం పగులగొట్టి,ఉండగా అనుమానంతో బీరువాలో వున్నా 22.71 తులాల బంగారు ఆభరణాలు కనబడక పోయేసరికి దొంగతనం జరిగిందని గమనించి. ధర్మపురి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ధర్మపురి ఎస్ఐ,పి ఉదయ్ కుమార్,కేసు నమోదు చేయగా ధర్మపురి సిఐ,ఎ రాంనర్సింహ రెడ్డి,విచారణ చేపట్టారని,విచారణలోభాగంగా,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ సూచనలతోరెండుబృందాలుగా ఏర్పడి,సిసిటీవిల ఆదారంగా కోలేటి మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసిందీ ఇద్దరు మైనర్లుసొంతఅన్నదమ్ములుగా గుర్తించి,సోమవారం 1వ తేదిన ఉదయం10:30 గంటల సమయంలో,ఆ ఇద్దరు మైనర్లును వారి ఇంటివద్ద అదుపులోకి తీసుకొని,వారి నుంచిమొత్తంబరువుసుమారు 227,100 గ్రాములు వుంటాయని,వాటి విలువ సుమారు 22,లక్షల బంగారు ఆభరణాలు అని వాటిని స్వాదీన పరుచుకొన్నామని, ఇద్దరు మైనర్లును జువెనైల్ జస్టిస్ బోర్డు జగిత్యాలలో హాజరుపరచామనితెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘుచందర్ తగుసూచనలుఇస్తూ. ఎవ్వరైనా కరిదైనా ఆభరణాలను, ఎక్కువమొత్తంలో డబ్బును ఇంట్లో పెట్టుకోవద్దని బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరు సీసి కెమెరాలను అమర్చుకోవాలని,స్వీయ భద్రతా చర్యలు పాటించాలని, అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో చేదించిన, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్,ధర్మపురి సిఐ,ఎ రాంనర్సింహ రెడ్డి, ఎస్ఐ,లు.పి.ఉదయ్ కుమార్,రవీందర్ కుమార్, కానిస్టేబుల్స్ బి రమేష్ నాయక్,రణధీర్,రమేష్, రామస్వామి,అరీఫ్, మహేందర్,ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# యూరియా ఇస్తారా..

## బిల్డింగ్ నుంచి దూక మంటారా..?

**టీ మీడియా ,సెప్టెంబర్ 1, వనపర్తిప్రతినిధి :**
ప్రజాపాలనలో యూరియా కోసం రైతులు ప్రాణాలు ఫణంగా పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. ఒక్క యూరియా బస్తాకోసం యుద్ధమే చేయాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా వనపర్తి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు యూరియా కోసం ఆత్మ హత్యా యత్నానికి సిద్ధపడ్డాడు. వారం రోజులుగా యూరియా కోసం ప్రయత్నించినా ఇప్పుడు.. అప్పుడు అంటూ కాలయాపనతోనే సరికావడంతో విసిగి వేసారిన యువకుడు యూరియా కోసమే ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు .గణపురం మండల కేంద్రానికి చెందిన బిక్కి చెన్నకేశవులు అనే యువకుడు తన పొలానికి యూరియా వేసుకోవడం కోసం వారం రోజుల నుంచి ప్రయత్నిస్తున్నాడు. స్థానికంగా ఉన్న సింగిల్ విండో కార్యాలయం అధికారులు రెండు మూడు రోజుల తర్వాత ఏరియా వస్తుందని చెప్పుకుంటూ వచ్చారు. చివరకు సోమవారం కూడా కార్యాలయం ముందు భారీ జన సందోహంతో రైతులు



యూరియా కోసం నిలబడటంతో నిరాశ చెందిన యువకుడు సింగిల్ విండో కార్యాలయం మొదటి అంతస్తు పైకి వెళ్లి ఏరియా ఇవ్వకపోతే దూకి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడున్న రైతులు ఇతరులు యువకుడికి నచ్చజెప్పి కిందికి దింపే ప్రయత్నం చేశారు. ఎలాగైనా యూరియా బస్తా ఇప్పిస్తామంటూ అక్కడున్నవారు సర్ది చెప్పడంతో బలవంతంగా యువరైతు కిందికి దిగినట్లు సమాచారం.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 1,ధర్మారం:**
పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన మేకల రవి (50) అనే వ్యక్తి గ్రామ శివారులోని వాగులో చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రవికి భార్య సునీత, ఇద్దరు కుమార్తెలు ప్రత్యూష, కావ్య ఉన్నారు. కూలి నాలి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం గ్రామ శివారులోని వాగులో చేపల వేట కోసం వెళ్లాడు. చేపలు పట్టే ముందు వాగు ఒడ్డు పై ఉన్న ఓ రైతు పంప్ సెట్ స్టార్టర్ లో విద్యుత్ తీగను అమర్చాడు. ఆ తీగను పట్టుకొని వాగు లోకి చేపలు



పట్టేందుకు వెళుతుండగా రవి కాలికి ప్రమాదవశాత్తు అదే తీగ తగిలి కరెంటు షాక్ తో అక్కడికక్కడే మరణించాడని గ్రామస్తులు తెలిపారు. సోమవారం ఉదయం ఓ వ్యక్తి వాగు ఒడ్డుపై వెళ్తుండగా గమనించడంతో రవి మరణించిన విషయం వెలుగు చూసింది.

ఈ విషయం తెలిసిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వాగు వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వాగులో నుంచి రవి మృతదేహాన్ని పోలీసులు బయటికి తీయించి శవ పంచనామా నిర్వహించారు. కుటుంబానికి పెద్ద దిక్కైన రవి మరణంతో కుటుంబ సభ్యులు మృతుడి మృతదేహం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.

# జేఏసీ కో కన్వీనర్‌గా అలువాలా రాజేందర్...

**టీ మీడియా,సెప్టెంబర్ 1,పెద్దపల్లి :**



పెద్దపల్లి పట్టణంలోని క్రిస్టల్ గెస్ట్ హౌస్ లో జరిగినటువంటి బిసి,ఎస్సీ,ఎస్టీల సమావేశం సోమవారం జిల్లా కన్వీనర్ అంజి గౌడ్ బీసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మండలం,రాఘవపూర్ గ్రామానికి చెందిన అల్వాల రాజేందర్ ను గతంలో పలు సంఘాలలో చేసిన సేవలను గుర్తించి జేఏసీ సభ్యులు జేఏసీ కో కన్వీనర్ గా అలువాలా రాజేందర్ ను నియమించడం జరిగింది. జెఏసి సభ్యులు మాట్లాడుతూ..బీసీ,ఎస్సీ ఎస్టీ,జేఏసీ అభ్యున్నతి కోసం సంఘాల బలోపేతానికి కృషి చేయాలని విలేకరుల సమావేశంలో తెలిపారు. రాజేందర్ మాట్లాడుతూ...తన నియామకంకి సహకరించిన జేఏసీ సభ్యులకు,జిల్లా కన్వీనర్ అంజి గౌడ్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి శిలివేరి శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, అంజి గౌడ్,డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాతంగి రేవంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి అవినాష్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు సతీష్,జేఏసీ కాల్వశ్రీరంపూర్ కన్వీనర్ జాక్కె విష్ణు వర్ధన్ గౌడ్,జేఏసీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేసిన సేవలను గుర్తించుకొని సన్మానం

**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామకృష్ణాపూర్ :**
బీజోన్, రామకృష్ణాపూర్,రజక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇంతకు ముందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారికీ చేసిన సేవలను గుర్తించుకొని సోమవారం రాజీవ్ చౌక్ వద్ద వారికి పుష్పగుచ్చం,సాల్వతో రజక సంఘము సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య, అధ్యక్షులు నడిగోటతిరుపతి, కోశాధికారికంచర్లశ్రీనివాస్, మాధవ్,మల్లయ్య నాగరాజు, సారయ్య,సమ్మయ్య, సంపత్,కనకయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో పాల్గొన్నా ఎస్సై సరళ

**టీ మీడియా, సెప్టెంబర్ 1 , మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలాపూర్ ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన దుండిగల్ ఎస్సై సరళ ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, రఫీ, ప్రశాంత్, నరేందర్, సందీప్, రాజు, రవి, సాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్ విధానాని అమలు చెయలని ఉద్యోగులు నిరసన

**టీ మీడియా సెప్టెంబర్ 1, మంథని:**




ముత్తారం మండలకేంద్రంలో సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ అమలుపై జీవో విడుదల చేయాలని కోరుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముత్తారం యందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.



# భూమిఆక్రమించిన వారిపై చర్యలు

• సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**టి మీడియా,సెప్టెంబర్ 1, జనగామ :**
జిల్లా దేవరుప్పుల మండలం,మాదాపురం గ్రామంలో సర్వే నెంబరు 18 లో గల భూమిని అక్రమంగా ఆక్రమించారని అక్కడ దళితులు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ భూములను దళితులకు అప్పగించాలని,అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని ఆ భూమిని దళితులకు అప్పగించాలని,లేనిపక్షంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని,అక్కడి అధికారులు నిర్లక్ష్యంవ్యవహరిస్తున్నారని,అధికారులు నిర్లక్ష్యం వేడి ఇక్కడ దళితులకు న్యాయం చేయాలని,దళితులు పేదల పక్షాన సిపిఎం అండగా ఉంటుందని,ఇట్టి భూమి విషయంలో జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని ఆ భూములను దళితులకు అప్పగించాలని,లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్,మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యురాలు సుమ, బాధితులు గుర్రం కొమురయ్య, గుర్రం అంజయ్య, గుర్రం రాములు, గుర్రం పూలమ్మ ,గుర్రం శాంతమ్మ, గుర్రం సారమ్మ, గుర్రం ఎల్లమ్మ, బేజాగం ఎల్లయ్య, బేజగం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు

• జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**టీ మీడియా,సెప్టెంబర్ 1, పెద్దపల్లి :**
తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నమస్తే తెలంగాణ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందినసంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థకు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్,అక్రిడిటేషన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం,పై నిషేధాజ్ఞలు

• పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామగుండం ప్రతినిధి:**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిఎలాంటి ధర్నాలు, ర్యాలీలు,రాస్తారోకోలు, సభలు,సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిటవివిధ కారణాలను చూపుతూబల వంతంగా వివిధసంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**టి మీడియా, సెప్టెంబర్ 1,సూర్యాపేట :**
కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ చేసిన దుష్ప్రచారానికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పిలుపుతో రైతులు, యువకులు, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కోర్టు చౌరస్తా, పిఎస్ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజీ రోడ్, తెలంగాణ తల్లి చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా అంజనపురి జంక్షన్ వరకు కొనసాగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం మాని రైతులకు ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

# సేవలను గుర్తించుకొని సన్మానం

**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామకృష్ణాపూర్ :**



బీజోన్, రామకృష్ణాపూర్,రజక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇంతకు ముందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారికీ చేసిన సేవలను గుర్తించుకొని సోమవారం రాజీవ్ చౌక్ వద్ద వారికి పుష్పగుచ్చం,సాల్వతో రజక సంఘము సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య, అధ్యక్షులు నడిగోటతిరుపతి, కోశాధికారి కంచర్లశ్రీనివాస్, మాధవ్, మల్లయ్య నాగరాజు, సారయ్య, సమ్మయ్య, సంపత్, కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వైస్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**టీ మీడియా ,సెప్టెంబరు 1 ,పెబ్బేరు:**



సోమవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేపియడం జరిగింది ఈ సందర్భంగా స్వీట్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు దైవ ఆశీస్సులతో ఆర్థిక ఆరోగ్యంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి బున్యదిపురం నరేందర్ తోకల సత్యనారాయణ రాంపురం ఈశ్వర్ రెడ్డి పబ్బా విజయవర్ధన్ గౌడ్ నాగరాజు గౌడ్ పాతపల్లి చంద్రశేఖర్ మీద్దె శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోర్డినేటర్‌గా భరత్

**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామగుండం ప్రతినిధి:**



యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రామగుండం నియోజకవర్గ కోర్డినేటర్‌గా రమేష్ నగర్‌కు చెందిన పీక భరత్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ హెడ్ మను జైన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.,జిల్లా స్టీరింగ్ కమిటీ సోషల్ మీడియా నాయకులు పీక అరుణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులకు భరత్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు నియమించేలా పనిచేస్తానని భరత్ స్పష్టం చేశారు.




# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి....

• కాంట్రాక్టర్ మొండివైఖరి విడనాడాలి
• ఈసంపల్లి రాజేందర్

**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామగుండం ప్రతినిధి**
గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు టియు సిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాలో పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ. డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోవడం లేదు. ఇచ్చినట్టే ఇచ్చి బ్యాంకుల్లో వేసి,తిరిగి లాక్కుంటున్న పరిస్థితి గోదావరిఖని డిపోలో కొనసాగుతున్నది. అనేకసార్లు అధికారులకు విన్నవించుకుంటున్నప్పటికీ వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదు పిఎఫ్ కూడా సక్రమంగా కట్టిన దాఖలాలు కూడా లేవు. నెల పని చేస్తే 1500 రూపాయల ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉండగా, ఏడాదిన్నరగా ఇన్సెంటివ్ చెల్లించకుండా వీరిని ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా 4 రోజులుగా నిరసన తెలుపుతున్నారు. చీసమస్యను పరిష్కరించాల్సిన అధికారులు కూడా కాంట్రాక్టర్ తో కలిసి కుట్రలు చేయడం ఇక్కడి డిపో అధికారులకే చెల్లింది. సమస్యను పరిష్కరించకపోతే సమ్మెను జిల్లా వ్యాప్తంగా, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు విస్తరిస్తామని తెలియజేస్తున్నాము ఆని అన్నారు. సమస్య తీవ్రతరం కాకముందే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,మొండి వైఖరి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుసిఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్,కార్మికులు శివ,లక్ష్మి,కాంతమ్మ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

- సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**
గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించించారు. వరదల ప్రభావంపై కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కొనసాగుతుంది. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలి**
తెలంగాణ రాష్ట్రంలో చెరువుల పరిస్థితిపైన సమగ్ర అధ్యయనం చేయాలని, విపత్తు నిర్వహణ నిధులతో చేపట్టిన పనుల వివరాలతో నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన పంట నష్టం అంచనా వేసి వెంటనే నివేదిక ఇవ్వాలని, ఎస్డీఆర్ఎఫ్ వరదల సమయంలో బాగా పని చేసిందని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్?తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని తెలిపారు.

**హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల నోటిఫై చేయాలి**
రాష్ట్రంలో వర్షాల వల్ల 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని సీఎంకు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల నోటిఫై చేయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కేంద్రానికి నివేదిక పంపాలి

వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలని, జంతువులు చనిపోతే రైతులకు పరిహారం ఇవ్వాలని రేవంత్ రెడ్డి చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని,కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాల్లోనే నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కిందిస్థాయి అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విపత్తు నిర్వహణపై సమగ్ర నివేదిక చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు.

# యాత్ర'తో కాంగ్రెస్‌కు లాభం జరిగిందా

(మొదటిపేజీ తరువాయి..)

జాబితాల నుంచి తొలగించారని ఆరోపించారు. మొత్తం మీద ఆ విషయం విపక్ష పార్టీలు బిహార్ ఓటర్లకు చేరువయ్యాయి.

**ఇండియా పార్టీలను ఏకతాటిపైకి**
ఓటర్ అధికార్ యాత్రలో రాహుల్ గాంధీ ప్రధానంగా కేంద్ర ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఈవీఎంల పనితీరు గాడి తప్పడం, ఓట్ల చోరీ వల్లే ఇండియా కూటమి వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల దొంగ, గద్దె దిగాలంటూ నినదించారు. బిహార్‌లోని అధికార ఎన్‌డీఏ కూటమిలో ఉన్న పలువురు నేతలకు రెండు చొప్పున ఓట్లు ఉన్నాయనే ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యల వీడియో క్లిప్‌లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ టాపికే ఇండియా కూటమిలోని ఇతర పార్టీలతో కాంగ్రెస్ బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఎస్ఐఆర్ వల్ల ఓట్లు కోల్పోయిన తరపున రాహుల్‌గాంధీ తన వాణిని వినిపించారు. ఈ అంశంపై గళం విప్పుతున్న వ్యక్తులు, సంస్థలు, రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యాన్ని వివరించారు.

**ఎన్‌డీఏ కూటమికి కౌంటర్**
బిహార్‌ను పాలిస్తున్న ఎన్‌డీఏ కూటమి సర్కారును విమర్శించడంతో పాటు ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిస్తే ఏమేం చేస్తామనే దానిపై రాహుల్ గాంధీ ప్రజలకు క్లారిటీ ఇచ్చారు. తన 'అభివృద్ధి నమూనా' ఎలా ఉంటుంది అనేది వివరించారు. బిహార్ సమగ్ర ఆర్థిక అభివృద్ధిపై ఫోకస్ చేస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధిలో న్యాయమైన భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించి, మూతపడిన పరిశ్రమలను తెరిపిస్తామన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య సమసిపోయి బిహార్‌లో పేదరికం తగ్గుతుందని రాహుల్ పేర్కొన్నారు.

**బిహార్‌లో కాంగ్రెస్ బలోపేతం**
బిహార్‌లో కాంగ్రెస్ అనేది లాలూప్రసాద్ యాదవ్ ఆర్‌జేడీ పార్టీపైనే ఆధారపడుతుందనే అభిప్రాయం ఉంది. ఈ ముద్రను చెరిపివేసేందుకు రాహుల్ గాంధీ తన యాత్ర ద్వారా బలమైన ప్రయత్నం చేశారు. ఈ యాత్ర అంతటా ఆయన విపక్ష కూటమిని ఇండియా అని సంబోధించారు. ఆర్‌జేడీ నేతలు మాత్రం విపక్ష కూటమిని మహాఘట్ బంధన్ అని పిలిచారు. బిహార్ ఎన్నికల్లో ఇండియా కూటమి సీఎం అభ్యర్థి లాలూ కుమారుడు తేజస్వియేనా అని విలేకరులు ప్రశ్నించగా, రాహుల్ సమాధానాన్ని దాటవేశారు. ర్యాలీల ద్వారా ఎక్కడికక్కడ కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ నింపారు. బిహారీల స్టైల్‌లో మెడ, భుజాలపై గంచ (సన్నని టవల్) ధరించి మఖానా పొలాల్లోకి నడిచి వెళ్లి రైతులతో రాహుల్ ముచ్చటించారు. ఈ అంశాలన్నీ రాష్ట్ర కాంగ్రెస్‌లో పునరుత్తేజాన్ని నింపాయి.

# శాసన మండలిలో బీఆర్ఎస్ రచ్చరచ్చ

- చైర్మన్ పోడియం చుట్టుముట్టి నినాదాలు





**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. మండలి చైర్మన్ పోడియంను చుట్టుమట్టి.. పెద్దెత్తున నినాదాలు చేశారు.సోమవారం రెండోరోజు తెలంగాణ శాసన మండలి సమావేశం జరిగింది. శాసనసభలో ఆమోదం పొందిన బిల్లులకు మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణ పురపాలక సంఘ సవరణ ఆర్డినెన్సు, పంచాయతీ రాజ్ ఆర్డినెన్సు , అల్లో పతిక్ వైద్య సంరక్షణ చట్ట రద్దు బిల్లులను మండలిలో మంత్రులు ప్రవేశపెట్టారు. బిల్లులతోపాటు మరికొన్ని అంశాలను మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే, శాసన మండలిలో బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు.మండలిలో కాళేశ్వరం కమిషన్ నివేదికను పెట్టాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. మండలిలో చైర్మన్ పోడియంను చుట్టుముట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. కాళేశ్వరం కమిషన్ నివేదిక కాగితాలను చించి చైర్మన్ పైకి విసిరేశారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. దీంతో మండలిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీల ఆందోళనల మధ్యనే బిల్లులను మంత్రి సీతక్క మండలిలో ప్రవేశపెట్టారు.బడే బాయ్ చోటే బాయ్ ఏక్ హై. కాలేశ్వరం రిపోర్టు ఫేక్ హై అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నినాదాలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ దోస్తీ అని, రాహుల్‌కి సీబీఐ వద్దు, రేవంత్‌కి సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కమిషన్ పై సీబీఐ విచారణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..? విచారణ ఎదుర్కొంటామన్న బీఆర్ఎస్ ఇప్పుడెందుకు భయపడుతుంది..? అంటూ పొన్నం ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమని స్పష్టమైందని పొన్నం ఆగ్రహం అన్నారు.సభలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన మధ్యే బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. చర్చ లేకుండానే పంచాయతీ చట్ట సవరణ బిల్లుకు శాసన మండలి ఆమోదం తెలిపింది. అనంతరం మండలి నిరవధిక వాయిదా పడింది.

## గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి...

- నిర్వాహకురాలు ప్రమీల



**టీ మీడియా,సెప్టెంబర్ 1,రామగుండం ప్రతినిధి :**
గ్రంథాలయాలను వినియోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు టీచర్ ప్రమీల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పేద విద్యార్థులను జ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాల వైపు చైతన్యం చేసేటటువంటి దిశగా సమత గ్రంథాలయ అన్నారు.ఈ లైబ్రరీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి వచ్చే విద్యార్థులు చెబుతున్నారన్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఇక్కడికి వచ్చి ఈ లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవడం జరుగుతుందన్నారు.లైబ్రరీలో భారత రాజ్యాంగం,చరిత్ర పుస్తకాలు,కథల పుస్తకాలు, నీతి పుస్తకాలు,కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు,చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిసర ప్రాంత పాఠకులు విద్యార్థిని విద్యార్థులు వచ్చి చదువుకోవాలని కోరారు.

## ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**టీ మీడియా, సెప్టెంబర్ 01, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం సోమవారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ మాట్లాడుతూ అప్పుడే మంచిగా ఉండే పైలెట్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు రామిడి కుమార్,అలుగుల సత్తయ్య,మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదేలు,జిలకర మహేష్,అనిల్ రావు,మహిళా నాయకురాల్లు పూరెల్లి రాజేశ్వరి,పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ డీఈఈ పదవి విరమణ

**టీ మీడియా సెప్టెంబరు 1 ,పెబ్బేరు:**
సోమవారం వనపర్తి లోని ఆర్ జె గార్డెన్లో వనపర్తి సబ్ డివిజన్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న బండారు శ్రీనివాసులు ను పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు ,వారు పెబ్బేరు మండలానికి ఏఈ గా పని చేసినప్పుడు వారు చేసిన అభివృద్ధి పనులను కొనియాడుతూ వారి పదవి విరమణ అనంతరం వారి శేషాజీవితం ఆనందంగా గడపాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి పిఎ శ్రీనివాసులు గౌడ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోడల్ వెంకటేష్ సాగర్ తోమాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యుగంధర్ రెడ్డి శివ సాయి ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీస్ సిబ్బంది వినయ్ వడ్డే అంజి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిచేతుల మీదిగా ఇండ్ల పట్టాల పంపిణీ

**టీ మీడియా, సెప్టెంబర్ 01, రామకృష్ణాపూర్**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేసే సన్నాహాల్లో బాగంగా సోమవారం మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్,పుర కమిషనర్ రాజు ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను అందజేస్తామని చెప్పారు.అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.ఇప్పటికే లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేశామని అన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో మౌలిక సదుపాయాల కోరకు కోటి అరవై లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని,మరికొద్ది రోజుల్లోనే లబ్ధిదారులకు అన్ని వసతులను కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

### రానున్న 12 నుంచి 36 గంటల్లో అల్పపీడనం

- వెల్లడించిన వాతావరణ కేంద్రం



**టి మీడియా, సెప్టెంబర్ 1, హైదరాబాద్ బ్యూరో :**
వాయువ్య బంగాళాఖాతంలో రానున్న 12 నుంచి 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్?లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**దిశ మార్చుకున్న అల్పపీడనం**
కానీ అల్పపీడనం బంగాళాఖాతంలో దిశ మార్చుకున్నట్లు తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీంతో రాగల 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది.

**పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**
మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నుంచి భారీ వర్షం పడింది. గూడూరు మండలం భూపతిపేటలో అత్యధికంగా 12 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఈ వర్షానికి వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. బయ్యారం మండలం అల్లిగూడెం శివారులో పంది పంపుల వాగు బ్రిడ్జి పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా గార్ల మండల కేంద్రం శివారులో లోలెవల్ బ్రిడ్జి పై నుంచి పాకాల వాగు ప్రవహించడంతో మద్దివంచ, రాంపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ఈ వర్షానికి ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలోని సీఎస్ఐ కాలనీలోకి భారీగా వరద నీరు చేరింది. ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఉప్పొంగిన అలుగు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెల్లవారుజామున కుండపోత వర్షం కురిసింది. ములకలపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధానంగా ములకలపల్లి మండలంలోని పాములేరు వాగు ఉప్పొంగడంతో చాపరాలపల్లి, కుమ్మరిగూడెం, మాదారం గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. అదే విధంగా ఊట్లపల్లి సమీపంలో ఉన్న వెంకమ్మ చెరువులోకి భారీగా వరద చేరడంతో అలుగు ఉప్పొంగింది. దీంతో వాగోడ్డుగూడెం సమీపంలో రహదారిపై ఉన్న లోలెవెల్ వంతెన పైనుంచి ఆరడుగుల ఎత్తులో వరద ప్రవహించింది. దీంతో 20 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

**సెప్టెంబర్?లోనూ భారీగా వర్షాలు**
దేశంలో సెప్టెంబరు నెలలోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలే కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. సాధారణంగా ఏటా సెప్టెంబరులో 167.9 మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంటుంది. అయితే ఈసారి అదే నెలలో సాధారణం కంటే 109 శాతం ఎక్కువ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. అయితే ఈశాన్య భారత్, తూర్పు భారత్, దక్షిణ భారత్, వాయవ్య భారత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలే పడొచ్చని తెలిపింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో సాధారణ స్థాయిలో, సాధారణాన్ని మించిన స్థాయిలో వానలు పడే అవకాశాలు ఉన్నాయని చెప్పింది. ఆదివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా ఈ వివరాలను వెల్లడించారు.

## హరీశ్‌రావు, సంతోష్, మేఘా కృష్ణారెడ్డివల్లే

(మొదటిపేజీ తరువాయి..)

కేసీఆర్ రాజకీయాల్లో ఇన్నేళ్లు ఉన్నా ఆస్తులు సంపాదించుకోలేదని, డబ్బులపై కేసీఆర్‌కు ఏనాడు ఆశ లేదని పేర్కొన్నారు.కాళేశ్వరంలో పనిచేసిన ముగ్గురు ఇంజినీర్ల వద్ద వందలకోట్ల సంపద ఉందని, కాళేశ్వరం ఇంజినీర్ల ఆస్తులపై ఎందుకు విచారణ జరిపించట్లేదని, ఏసీబీకి చిక్కిన ఇంజినీర్ల వెనుక ఎవరున్నారో ఎందుకు విచారణ చేయట్లేదని కవిత నిలదీశారు. బీఆర్ఎస్‌ను ఇబ్బందులకు గురిచేసిన అవినీతి అనకొండలను ఉపేక్షించొద్దని కోరారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారని, కాపాడుతున్నారని, వాళ్ల సోషల్ మీడియా బ్యాచ్ రేపట్నుంచి తనపై దుష్ప్రచారం చేస్తారని, సోషల్ మీడియాలో తనపై నరకం చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కేసీఆర్ అంటే మహానాయకుడు అని దేశవ్యాప్త పేరు ఉందని, రేపట్నుంచి కేసీఆర్ పేరు చెబితే సీబీఐ పేరు కూడా వినిపిస్తుందని, పెద్దసార్ వద్దకు వచ్చాక కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. తనని రేవంత్‌రెడ్డి, బీజేపీ, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపట్నుంచి అంటారని జోస్యం చెప్పారు. తాను కేసీఆర్ బిడ్డను బద్దార్ ఒకరు నడిపిస్తే నడిచే వ్యక్తిని కాదని వెల్లడించారు.

### వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వో తొలగింపు

బీఆర్ఎస్ అధికారిక వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వోను ఆ పార్టీ తొలగించింది. కవిత ప్రెస్‌నోట్, వీడియో క్లిప్పులను సైతం వాట్సప్ గ్రూప్‌ల నుంచి తొలగించింది. అంతేకాకుండా హరీశ్‌రావు, సంతోష్‌కు వ్యతిరేకంగా ఉన్న వ్యాఖ్యల సారాంశాన్ని కూడా బీఆర్ఎస్ డిలీట్ చేసింది.

## పోషకాహార వారోత్సవాలు

**టి మీడియా, సెప్టెంబర్ 1,పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని, మల్లెల మడుగు సెక్టార్ - సవళ్ళగూడెం-1 అంగన్ వాడి కేంద్రంలో సోమవారం పోషకాహార వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు, చిన్నారులకు అంగన్వాడి టీచర్ గద్దల నాగమణి పోషకాహార విలువలను వివరించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహర పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని మహిళలు, బాలింతలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్‌కు రజక సంఘం సన్మానం

**టీ మీడియా,సెప్టెంబర్ 01,రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సోమవారం రజక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇంతకు ముందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించుకొని రాజీవ్ చౌక్ వద్ద బాల్క సుమన్ కి పుష్పగుచ్ఛం,సాల్వతో రజక సంఘము సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య,అధ్యక్షులు నడిగోట తిరుపతి,కంచర్ల శ్రీనివాస్,మాధవ్,మల్లయ్య నాగరాజు, సారయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు కొత్త హంగులు

(మొదటిపేజీ తరువాయి..)

మొత్తం నాలుగు దశల్లో అభివృద్ధి చేస్తారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని రూ. 189.10 కోట్లతో నాలుగు దశల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించారు. దీనిని సీఎం రేవంత్?రెడ్డి ఆమోదం కోసం పంపించారు. సీఎం ఆమోదం తర్వాత పనుల కార్యాచరణ మొదలవుతుంది.
భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని మూడు దశల్లో రూ. 350 కోట్లతో అభివృద్ధి చేస్తారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయ్యింది. కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు రావాల్సి ఉంది. మిగతా దేవాలయాలకు మాస్టర్‌ప్లాన్లు సిద్ధం అవుతున్నాయి.
అభివృద్ధికి అయ్యే ఖర్చు వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 696.25 కోట్లు ఖర్చవుతుందని అంచనా. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న వేములవాడ శివాలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందింది.భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానానికి - రూ. 350 కోట్లు అవుతుందని అంచనా. ఇక్కడ కొలువైన సీతారాములను దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుండి భక్తులు తరలివస్తారు.అలంపూర్?లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి దేవస్థానం - రూ. 345 కోట్లు అంచనా. అలంపూర్‌లో ఉన్న జోగులాంబ ఆలయం అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటి.కీసరలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి - రూ. 202 కోట్లతో అభివృద్ధిచేయనున్నారు.కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి - రూ. 200 కోట్లు వ్యయం అవుతుందని అంచనా.బాసరలోని జ్ఞానసరస్వతి దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 189.10 కోట్లు ఖర్చవుతుందని అంచనా. నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న బాసర సరస్వతి ఆలయం అక్షరాభ్యాసానికి ప్రసిద్ధి చెందింది.కొడంగల్?లోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 110 కోట్లు ఖర్చవుతుందని అంచనా.చెర్వుగట్టులోని పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 110 కోట్ల ఖర్చవుతుందని అంచనా. ఈ దేవస్థానంలో శివలింగం జడలు అల్లిన రూపంలో ఉంటుంది. స్వామివారు పార్వతి దేవితో కలిసి ఇక్కడ కొలువుదీరారు.